

నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల

ఆదివారం | 04 ఫిబ్రవరి 2024 | పేజీలు 8



పైపులైన్ పగలిపోయి వృధా అవుతున్నా నీరు

జఠిలమవుతున్నా
## తాగునీటి సమస్యతో ప్రజల ఇబ్బందులు ఎన్నో..!

- ఒకచోటి వృధ... మరో చోట వృధా
- ప్రజల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలంలోని గ్రామీణా ప్రాంతాలల్లో రోజు రోజుకు తాగునీటి సమస్య జఠిలమవుతుంది. దింతో నీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో 10 రోజులైనా గ్రామానికి అధికారులు నీటిని సరఫరా చేయకపోవడంతో ఆ గ్రామ ప్రజలు ఖాళీ బిందేలతో గ్రామ సచివాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని మిగతా 2లో

# బాబోయ్ దోమలు



- కర్నూలు ప్రజలపై దాడి
- దెబ్బతింటున్న ఆరోగ్యాలు
- ప్రజలను పట్టి పీడిస్తున్న వైరల్ జ్వరాలు
- హంద్రీ, వక్కెర వాగులు కలుషితం కావడంతోనే దారుణ పరిస్థితి
- మూసీ నదిని తలపిస్తున్న నదులు,
- దోమల నియంత్రణలో విఫలమైన నగరపాలక సంస్థ




**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** దోమలు కర్నూలు నగర ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చీకటి పడితే చాలు గుంపులు గుంపులుగా అవి ప్రజలపై దాడి చేస్తున్నాయి. దోమ కాటు నుండి బయట పడేందుకు ప్రజలు పొగపెడుతున్నారు. దీంతో వాయు కాలుష్యం కర్నూలు నగరాన్ని చుట్టేస్తోంది. హంద్రీ, వక్కెర వాగుల్లో కలిసిపోతున్న మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ నదుల్లో ఇసుక కోసం పెద్ద ఎత్తున తవ్విన గోతుల్లో నిలిచిపోయిన నీరు మురుగుపట్టి అందులో దోమలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ నదులు మూసీని తలపిస్తున్నాయి. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారిపోయాయి. అలాగే కర్నూలు నగర నడిబొడ్డున వెళుతున్న కర్నూలు-కడప కాలువలో మురుగునీటితోపాటు చెత్తా చెదారాన్ని నింపేస్తుండడంతో ఈ కెనాల్ కూడా దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. దీన్ని నియంత్రించడంలో కర్నూలు నగర పాలక సంస్థ పూర్తిగా విఫలమైంది. మరోవైపు క్లాప్ వాహనాల డ్రైవర్లు పెండింగ్‌లో ఉన్న జీతాల కోసం దీర్ఘకాలం సమ్మెలోకి వెళ్లిన మిగతా 2లో



వేసవిలో
## తాగునీటి సమస్య రానివ్వదు

- జడ్పీ పాత భవనం లీజుకు ఇవ్వడానికి సభ్యులు దృష్టికి
- జడ్పీ 2023-24 సవరణ బడ్జెట్ ప్రతిపాదన
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కమిటీల ఏర్పాటు
- రహదారుల నిర్మాణంలో అధికారులు చర్యలు తీసుకోవాలి
- జడ్పీ స్థాయి సంఘం సమావేశంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

**కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు అనుకూలించనప్పటికీ సంబంధిత అధికారులు జిల్లాలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు వారినీ ప్రత్యేకంగా అభినందించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ మినీ మిగతా 2లో


జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబోతుల పాపిరెడ్డి



హోరు తప్ప జోరు లేని
## జయహో బీసీ

- తూతూ మంత్రంగా జయహో బీసీ
- మండలంలో కదిలిరాని తెలుగు తమ్ముళ్లు
- గైర్హాజరైన బీసీ నాయకులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి నారా లోకేష్ లు రాష్ట్రవ్యాప్తంగా జయహో బీసీ కార్యక్రమం ఏర్పాటుకు పిలుపునిచ్చారు . తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీగా చెరగని ముద్ర వేసుకొంది. పార్టీ ఎటువంటి కార్యక్రమానికి పిలుపునిచ్చిన అత్యధికంగా తరలివచ్చేది బీసీలే. బీసీలకు పెద్దపీట వేసి బిసి లకు ప్రాముఖ్యత నిచ్చిన పార్టీ టిడిపి. అటువంటి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయహోబీసీ కార్యక్రమాన్ని మిగతా 2లో

టీడీపీని గెలిపించేందుకు
## ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని 1వవార్డు ఖండేరిలో నగరమా మేలుకో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు అడ్డా అనుకుంటున్న మిగతా 2లో



మాట్లాడుతున్న టీజీ భరత్

సూర్య



# బాబోయ్ దోమలు

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా నగరంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకు పోయింది. తాజాగా వారు విధుల్లోకి వచ్చినా నగరంలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా కంపోస్టు యార్డుకు తరలించేందుకు చాలా సమయమే పట్టేలా ఉంది. హంద్రీ, వక్కెర నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఒకవైపు దోమలతో మరోవైపు కంపు వాసనతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. నాలుగైదు నెలలుగా ఈ పరిస్థితి ఉంది. ఫలితంగా నగర ప్రజలు అనారోగ్యం బారిన పడు తున్నారు. ఎక్కడ చూసినా వైరల్ ఫీవర్లు నగర ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దగ్గు, జలుబు బారిన పడుతున్న జనం డాక్టర్ల వద్ద క్యూ కడుతున్నారు. జ్వరం తగ్గుతున్నా దగ్గు, జలుబు మాత్రం వారాల తరబడి జనాన్ని ఇబ్బంది పెట్టేస్తున్నాయి. దీంతో జనం వణికిపోతున్నారు.

**మూసీ నదిని తలపిస్తున్న హంద్రీ, వక్కెర, కెసి కెనాల్**

దోమల నివారణలో నగరపాలక సంస్థ పూర్తిగా విఫలమైంది. 6లక్షలకు పైగా జనాభా ఉన్న నగరం నడిబొడ్డున వెళుతున్న హంద్రీ, వక్కెర, కెసి కెనాల్‌లు మూసీ నదిని తలపిస్తున్నా దాన్ని నియంత్రించేందుకు కనీస చర్యలు తీసుకోలేకపోతోంది కెఎంసి. నదులు, వాగుల్లోకి మురుగునీరు వదలకూడదని, మురుగునీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేదా మురుగునీటిని ట్రీట్‌మెంట్ చేసి





నదుల్లోకి వదలాలన్న నిబంధనలు ఉన్నా బేఖాతరు చేసిన ఫలితంగా నగర ప్రజలు దోమకాటుకు గురవ్వాల్సి వస్తోంది. ప్రతి నిత్యం లక్షలాది లీటర్ల మురుగునీరు హంద్రీ, వక్కెర, కెసి కెనాల్‌లోకి కలుస్తోంటే వేల లీటర్ల మురుగునీటిని కూడా శుద్ధి చే యడం లేదు. నగరంలో దోమలు పెరిగిపోతున్నా సరైన సమయానికి కనీసం ఫాగింగ్ కూడా ప్రారంభించకపోవడంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కర్నూలు అసెంబ్లీ తెదేపా ఇంఛార్జ్ టి.జి.భరత్ దోమలపై దండయాత్ర అంటూ ఫాగింగ్ చేయించే పని మొదలుపెట్టి మురుగుకాలువల్లో హైపో ద్రావణం పిచికారీ చేయించే పని మొదలు పెట్టిన తర్వాత కర్నూలు నగరపాలక సంస్థ పాలకవర్గం మేలుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అక్కడక్కడ ఫాగింగ్ జరుగుతున్నా దోమల నియంత్రణ కనిపించడం లేదు. నదులు, వాగులు, కెనాల్‌లో నిల్వ ఉన్న నీటిలో ఉత్పత్తి అవుతున్న దోమల సంతతిని తగ్గించేందుకు ఆయా ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసే పనిని కూడా నగరపాలక సంస్థ చేయలేకపోతోంది.

నగరాన్ని అందంగా తీర్చిదిద్దే పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న నగరపాలక సంస్థ దోమల నియంత్రణపై కనీస శ్రద్ధ కూడా చూపించలేక పోతోంది. నగరానికి కొత్త సొబగులు తీసుకువస్తా మంటూ కూడళ్లను, పార్కులను, ఈట్ స్ట్రీట్‌లను నిర్మిస్తోన్న నగరపాలక సంస్థ దోమల సమస్య కనిపించినట్లు లేదు. నగరపాలక సంస్థ పాలకవర్గం కూడా ఈ వైపుగా దృష్టి సారించడంలో విఫలమైంది. పాలకవర్గం తమతమ సొంత కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని అక్కడే ఉండిపోతున్నారు. కెఎంసి కార్యాలయానికి చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. దీంతో సమస్యలు చెప్పుకునేందుకు పాలకవర్గం అందుబాటులో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ కార్యాలయానికి పాలకవర్గం దూరంగా ఉన్న కారణంగా నగరంలో తలెత్తుతున్న సమస్యలను సమీక్షించుకునే అవకాశం లేకుండా పోతోంది. దీంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పాలకవర్గం కళ్లు తెరవకపోతే నగర ప్రజలంతా ఆసుపత్రుల చుట్టూ తిరగడం తప్పకపోవచ్చు.

## జఠిలమవుతున్నా తాగునీటి సమస్యతో
# ప్రజల ఇబ్బందులు ఎన్నో..!

(మొదటిపేజీ తరువాయి)



నీటికోసం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

అధికారులకు తెలిపినా ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు విమర్శించారు.నీటి సమస్యపై గత నెలలో పత్రికలో వార్తలు ప్రచురించినా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. వెంటనే నీటి ఎద్దడిని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే ఆందోళన కార్యాక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఆదేవిధంగా హొళగుంద నుండి వందవాగలి గ్రామానికి సరఫరా అయ్యే పైఫ్ లైన్ తరుచుగా పగలిగిపోవడంతో గ్రామానికి నీటి సరఫరా సక్రమంగా రావడం లేదని వందవాగలి గ్రామాల ప్రజలు అంటున్నారు.హొళగుందలో కొండ వద్ద నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ లీకేజ్ అవుతుంది.ఇలా నిరు మార్గ మధ్యంలో ఆవిరిపోవడంతో ఒక చోట వృథ..మరో చోటా వృధా అవుతుంది.మండలంలోని గ్రామీణా ప్రాంతాలల్లో నీటి ఎద్దడి పెరగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం గ్రామాల్లో కనబడడంలేదు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సృజన స్పందించి హొళగుంద మండలంలోని గ్రామీణా ప్రాంతాల్లో మంచినీటికి ప్రజలు పడుతున్న పాట్లు చూసి అయినా నీటి ఎద్దడిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## టీడీపీని గెలిపించేందుకు
# ప్రజలు సిద్ధంగా ఉన్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రాంతంలో ప్రజలు టీడీపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అర్హులకు పింఛన్లు లేక, ఇళ్ల పట్టాలు అందక ఇక్కడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరాంటే రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అవ్వాలని, కర్నూలులో తాను ఎమ్మెల్యే కావాలన్నారు. ఈ కార్యక్మరంలో జనసేన అసెంబ్లీ ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, సీనియర్ నేతలు మన్సూర్‌అలీఖాన్, అబ్బాస్, మున్నా, ప్రభాకర్, ఆనంద్, అయాత్‌బీ, కిరణ్, రమిజ్‌బాష, బాలు, ఆనంద్,సాయి, పౌల్, మల్లికార్జున, జనసైనికుడు ప్రకాష్, బూత్ ఇన్‌చార్జిలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రానివ్వదు

(మొదటిపేజీ తరువాయి)



సమావేశ భవనంలో కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ దిల్షాద్ ముజఫర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి ఏడు స్థాయి సంఘాల సమావేశాలు జరిగాయి.కర్నూల్ నుంచి గారేపురం హైవే రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకన జరుగుతున్నాయని వాటిని వేగవంతం చేసేందుకు కృషి చేయాలనీ జడ్పీ చైర్మన్ మరియు జడ్పిటిసి సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కోడుమూరు రహదారి నిర్మాణము, గార్గేయపురం నుంచి మిడుతూరు రహదారి నిర్మాణం చేపట్టడంలో జాప్యం జరుగుతుందని అధికారులు వెంటనే స్పందించి రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జడ్పిటిసి సభ్యులు కోరారు. కర్నూలు జిల్లా పరిషత్తు పాత భవనం శిథిలావస్థకు చేరకుండా ఆ భవనాన్ని ఏపీ టూరిజం వారికి లీజు నిమిత్తం ప్రతిపాదించారు. గత ధరలు, ప్రస్తుత ధరలు అనుగుణంగా లీజ్ ఇచ్చి జడ్పీ ఆదాయం పెంచుతామానారు.2023- 2024 సవరణ బడ్జెట్ 13.120, 2024-2025 13.401 ఆదాయముగా ప్రతిపాదించారు. వ్యయముగా 2023- 2024,కు 13.005, 2024-2025 13.284 జిల్లా ప్రజా పరిషత్ కి సంబంధించిన సవరణ బడ్జెట్ ప్రతిపాదించారు. కర్నూలు ఉమ్మడి జిల్లా లోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహణ జరగాలని గత సమావేశాల యందు ప్రతిపాదించినప్పటికీ వాటిపై దృష్టి సారించలేదని వైద్యాధికారులపై ఓర్వకల్లు జడ్పిటిసి సభ్యులు మండిపడ్డారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రమాదాలు నివారించేందుకు రవాణా శాఖ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రమాదాల అరికట్టడంలో కర్నూల్ రవాణా శాఖ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. కొత్తపల్లి మండలంలోనీ ముసలిమడుగు, ఎర్రమటం గ్రామాలలో బస్ సౌకర్యం పునరుద్ధరించి మరియు నీటి సౌకర్యం కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి విజ్ఞప్తి చేశారు. జగనన్న కాలనీలలో నీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. నాలుగు కొత్త అంబులెన్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ గిడ్డయ్య తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో అధికారుల నివేదికలు ప్రస్తావించారు.ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ హులగుంద జడ్పిటిసి కురువ బుజ్జమ్మ, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాసరరెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బారెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ గిడ్డయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ నాగేశ్వరరావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ ఇ రెడ్డి శేఖర్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ కర్నూల్ ఎస్ ఇ నాగరాజు, శ్రీధర్ రెడ్డి, వెల్దుర్తి జడ్పిటిసి సుంకన్న, గడివేముల జడ్పిటిసి బి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి మహానంది జెడ్పిటిసి కె వి ఆర్ మహేశ్వర రెడ్డి, దేవనకొండ జడ్పిటిసి, ఆత్మకూరు జెడ్పిటిసి జీ శివ శంకర్ రెడ్డి,ఎమ్మిగనూరు జడ్పిటిసి అనసూయమ్మ, కోసిగి జడ్పిటిసి జి పవిత్ర పాటిల్,ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హోరు తప్ప జోరు లేని జయహో బీసీ

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో శనివారం మొక్కుబడిగా నిర్వహించినట్లు ఉంది. ఈ కార్యక్రమంలో నాయకుల హోరు తప్ప తెలుగు తమ్ముళ్ల జోరు కనిపించలేదు. ముఖ్యంగా మార్కెట్ దినమైనటువంటి శనివారం అత్యధిక జనసంచారం కలిసే దినం అయినా గాని మండలానికి చెందిన బీసీ నాయకులు అత్యధికంగా గైర్హాజరయ్యారు. ఇదేవిధంగా గూడూరు మండలం బెల్ గల్ మండలంలో కూడా తూతూ మంత్రంగా సాగగా కర్నూలు మండలంలో ఏర్పాటుచేసిన జయహొ బీసీ కార్యక్రమానికి సత్రం రామకృష్ణ అత్యధికంగా బీసీలను కదిలించి జయప్రదం చేశారు. అయితే నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో ఏర్పాటుచేసిన జయహొ బీసీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు తూతూ మంత్రంగానే ముగించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిసి నాయకులు గాని బిసి కార్యకర్తలను గాని జయహొ బీసీ కార్యక్రమానికి అత్యదికంగా కదిలించలేకపోయారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గత వారం రోజుల





నుండి కరపత్రాలను విడుదల చేసి జయహొ బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయమని పిలుపు ఇచినప్పటికీ ఆయా గ్రామాల కమిటీ నాయకులేకాదు గ్రామాలకు చెందిన కనీసం ఒకరిద్దరు కార్యకర్తలు కూడా జయహొ బిసి కార్యక్రమంలో కనిపించలేదంటే ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి నాయకులు ఏమాత్రం శ్రద్ధ చూపారో తెలుస్తోందని పలువురు తెలుగు తమ్ముళ్లు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా నందమూరి ఫ్యాన్స్ ఆ ఛాయాలో కూడా కనిపించకపోవడం గమనార్హం. ఇక్కడ జరిగిన తీరును చూస్తే బీసీలు పార్టీకి దూరం అయ్యారా అని పలువురు వాపోతున్నారు. పార్టీలో బీసీలకు గౌరవం ఇవ్వడం లేదని ప్రోటోకాల్ పాటించడం లేదని పలువురు పార్టీలోని బీసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున గౌడ్ అమ్మలగుంట్ల బ్రదర్స్, తెలుగు యువత మండల కమిటీ, టిఎన్టియుసి నాయకులు తిరుమల నాయుడు గోపాల్ నాయుడు, గోరంట్ల మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతప్ప వెంకటగిరి చంద్ర, కోడుమూరు పట్టణ అధ్యక్షులు ఎల్లప్ప నాయుడు తెలుగు యువత మండల కమిటీ తెలుగు రైతు సంఘం నాయకులు,కార్యకర్తలు, తెలుగు మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు, తెలుగు స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు గానీ ఈ కార్యక్రమానికి దూరమ య్యారు. నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో ఏర్పాటు చేసిన జీవో బీసీ కార్యక్రమాన్ని ఇన్చార్జి నాయకులు, మండల నాయకులు మొక్కుబడిగా మమ అనిపించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని బీసీ నాయకులకు గుర్తింపు ఇవ్వడం లేదని అదేవిధంగా ఫోటోగ్రాల్ పాటించడం లేదని కలుపుకొని పోవడంలేదని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలకు కసరత్తు చేస్తున్నటువంటి సందర్భంలో బీసీ లపట్ల పార్టీ అధినాయకత్వం చొరవ చూపకపోతే రానున్న ఎన్నికల్లో పార్టీకి తీరని గండిపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నీటి సమస్యను పరిష్కరించాలి

## – మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రజలు నీటి సమస్యతో అల్లాడుతున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట పందిపాడు, లక్ష్మిపురం గ్రామాల ప్రజలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్లూరు కాలనీల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందని, ముఖ్యంగా 2019లో నగర పాలక సంస్థలో విలీనమైన పందిపాడు, లక్ష్మిపురం, పెద్దపాడు గ్రామాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీల వాసులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కల్లూరు కాలనీల వాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

# రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఏపీ మెడికల్ అండ్ సేల్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 7 నుంచి 11వతేదీ వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల ధరలపై జీఎస్టీ ఎత్తివేయాలన్నారు. నిత్యావసర, అత్యవసర మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. నాసిరకం మందులను అరికట్టాలన్నారు. రైట్ టు హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల బసవరాజు, శివరంగ, మారుతి, సురేంద్ర, ఖలీల్, శేషాద్రి, నాగయ్య పాల్గొన్నారు.

# ఓర్వకల్లు ఎంపీడీవోగా డి.మల్లేశ్వరి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు ఎంపీడీవోగా డి.మల్లేశ్వరి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం ఎంపీడీవోగా 2022 లో గ్రూప్–1 ద్వారా రిక్రూట్‌మెంట్ అయ్యారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎంపీడీవో గా బదిలీపై రావడం జరిగిందని ఆమె తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలలోని అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఆప్తా క్యాలెండర్ ఆవిష్కరణ



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా ఆప్తా క్యాలెండర్‌ను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్‌పాల్ ఆవిష్కరించారు. అనంతరం డీఈవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆప్తా నాయకులు ప్రకాష్‌రావు, రాజసాగర్, మహమ్మద్‌రఫి, ఖాజాహుసేన్, మధుసూదన్‌రెడ్డి, గోపాల్, సేవాలాల్‌నాయక్, మహబూబ్‌బాష, వినోద్‌కుమార్, లక్ష్మన్న, నబిరసూల్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి షూటింగ్ పోటీల్లో

# కాల్వబుగ్గ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** 42వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో అండర్–19 బాలుర విభాగంలో తెలంగాణపై ఫైనల్లో తలపడి ఆంధ్రప్రదేశ్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ ఘన విజయంలో ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామానికి చెందిన కాకతీయ హైస్కూల్ విద్యార్థులు ఘనవిజయం సాధించారు. ఈ మేరకు శనివారం క్రీడాకారుల్లో అభిలాష్(కెప్టెన్), నరేష్, సాయిచరణ్‌నాయక్‌లను కాకతీయ హైస్కూల్ మేనేజ్‌మెంట్ శ్రీదేవిక, సూర్యతేజ అభినందించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన షూటింగ్ బాల్ సెక్రటరీ నరేష్‌కుమార్, ఈశ్వర్‌నాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హైస్కూల్ హెచ్‌ఎం మనోహర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వివరాలను

# వేగవంతంగా పూర్తి చేయండి

## – జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎన్నికల నిర్వహణ నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించే సిబ్బంది యొక్క వివరాలను ఆన్‌లైన్‌లో ఎన్ఐసీ పోర్టల్‌లో వేగవంతంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు సంబంధితాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కమ్యూనికేషన్ సెంటర్‌లో ఉద్యోగుల వివరాల నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు 4,688మంది ఉద్యోగుల వివరాలను నమోదు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది వివరాలను వేగవంతంగా పూర్తి చేయడానికి అదనంగా కంప్యూటర్లు, సిబ్బందిని కేటాయించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా అధికారి రామచంద్రరావు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఎటీవో జయలక్ష్మి, ఎస్‌టీవో సునిల్, ఎంఈవోలు, హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు



# తాళం వేసిన ఇంట్లో చోరీ

## – 5తులాల బంగారు అపహరణ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని రామలింగేశ్వర్‌నగర్‌లో నివాసముంటున్న డాక్టర్ పుష్పలత ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. గత నెల 29వతేదీన హైదరాబాద్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు పుష్పలత వెళ్లింది. తిరిగి 31న తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంతో 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు పరిశీలించగా ఇంట్లోని బీరువాలో ఉన్న 5తులాల బంగారు నగలు, 5తులాల వెండి, 9విలువైన వాచ్‌లు, రూ.9వేల నగదు చోరీకి గురయ్యాయని గుర్తించారు. శనివారం బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4వ పట్టణ సీఐ శంకరయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# స్థలం విషయంలో గొడవ – 9 మందిపై కేసు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** 4వ పట్టణ పోలీసుస్టేషన్‌పరిధిలోని రేడియోస్టేషన్ వద్ద చంద్రశేఖర్ స్థలాన్ని, రోడ్డును ధ్వంసం చేసి చంద్రశేఖర్‌పై దాడి చేసిన కేసులో 9మందిపై కేసు చేశారు. సురేష్, రాము, వీరశేఖర్, చంద్రశేఖర్‌తోపాటు మరో 5మంది కలిసి చంద్రశేఖర్‌పై దాడి చేశారు. గాయాలకు గురైన చంద్రశేఖర్ 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నాపరాయి అక్రమ తవ్వకాలపై తనిఖీ



**కర్నూల్‌ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో సర్వే నంబర్ 719 లో అక్రమంగా నాపరాయిని తవుతున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినట్లు మైనింగ్ డిడి టి రాజశేఖర్ తెలిపారు. ఈ ఇతనికీల్లో 3400 క్యూబిక్ మీటర్లు అక్రమంగా నాపరాయిని తవ్వినట్లు గుర్తించారు. సంబంధిత వ్యక్తి గడ్డం మధుసూదన్ రెడ్డిగా గుర్తించారు. అతనిపై చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. తనిఖీలు మైనింగ్ విజిలెన్స్ ఏడి బైరాగి నాయుడు, రాయల్టీ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, మురహరి పాల్గొన్నారు.

# కోర్టు ధిక్కరణ కేసులో టీచర్కు రిమాండ్



**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** కోర్టు ధిక్కరణ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయులు ను రిమాండ్ కు తరలించారు. శనివారం న్యాయవాది బన్నూరు దేవ ప్రసాద్ మాట్లాడుతూ కరే శ్రీనివాసులు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెబ్బటం గ్రామం హొళగుంద మండలం నందు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మరో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దగ్గర తీసుకున్న నగదుకు గాను కరే శ్రీనివాసులు ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో కోర్టును ఆశ్రయించారు. విచారణ ఆదేశించిన కోర్టు ఉపాధ్యాయుడు కరే శ్రీనివాసులు విచారణకు హాజరుకానందున నాన్ బెయిలబుల్ వారెంట్(యన్ బి డబ్ల్యు) జారీ చేసింది. ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడిని శుక్రవారం ఆదోని సబ్ జైలుకు రిమాండ్ కు తరలించి నట్లు తెలిపారు.

# లీగల్ మెట్రాలజీ దాడులు



గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ అనిత

**మిద్దూరు, మేజర్‌న్యూస్:** మిద్దూరు మండల పరిధిలోని కడుమూరు మండల కేంద్రంలో లీగల్ మెట్రాలజీ శాఖాధికారులు శనివారం దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలో నిత్యావసర సరుకులు, విక్రయ దుకాణాలు, పొగాకు కంపెనీ మరియు ఫర్టిలైజర్స్ దుకాణాలు, హార్డ్‌వేర్ దుకాణాలలో ఆకస్మిక దాడులు జరిపి గ్రోమోర్ 5 బ్యాగ్‌లు, కిసాన్ అగ్రిమాల్‌లలో 5 బ్యాగ్‌లు, గ్రోమోర్ షాపులలో 5 బ్యాగులను తనిఖీ చేసి తూకాలు తక్కువగా ఉండడంతో సీజ్ చేసి పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ అనిత మరియు టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ చౌదరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి (60) నాపరాయి ట్రాక్టర్‌లో వెలుతూ ప్రమాదవశాత్తు బండలు క్రింద పడి మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# 8న హుండీ లెక్కింపు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలిసిన బుగ్గరామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపును ఈ నెల 8వతేదీన నిర్వహిస్తున్నట్లు ఆయన ఈవో డీఆర్‌కెవి.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకర్తల పర్యవేక్షణలో హుండీ లెక్కించడం జరుగుతుందని, బాలాజీ సేవా ట్రస్ట్ ఈ హుండీ లెక్కింపులో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొనాలని ఆయన కోరారు.

# క్రీడాకారుల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది

## – ముగిసిన జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించి వారి సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శనిరరాం జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీల ముగింపు కార్యక్రమానికి కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌తోకలిసి జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా ఈ నెల 9 నుంచి జరుగబోయే ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో కర్నూలు జిల్లా క్రీడాకారులు పతకాలే లక్ష్యంగా రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం జిల్లా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని కనబరచి విజేతలుగా నిలవాలన్నారు. అనంతరం వెయిట్‌లిఫ్టింగ్‌లో విజేతగా నిలిచిన క్రీడాకారుడు అబ్దుల్లాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ అయినా వైసిపి కార్యకర్తనే..

## వైసిపి ఇంచార్జి విరుపాక్షి..



వైకాపా జిల్లా కోఆర్డినేటర్,అధ్యక్షులకు స్వాగతం పలుకుతున్న విరుపాక్షి

- విరుపాక్షి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ఆలూరు నియోజకవర్గంలో 2లక్షల మందికి సంక్షేమ పథకాలు లబ్ధి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎలా ఆరోగ్యశ్రీతో ప్రజల గుండెల్లో నిలిచారో నేడు జగనన్న అమ్మ ఒడితో ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. ప్రతి కార్యకర్త ఎస్సీ,బిసి,మైనార్టీలను కలుపుకొని సమాజసేవ చేయాలని రాజకీయం అంటేనే సేవ అని ఆలూరు వైసిపి ఇంచార్జి బుసినే విరుపాక్షి అన్నారు. శనివారం ఆలూరు ఉమాకళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిని ఆలూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా అద్యక్షులు బి.వై.రామయ్య, జిల్లా కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి,వైసిపి మహిళా సంఘం జిల్లా అద్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్రనాయుడు, జిల్లాగృహ సారథుల కమిటి కన్వీనర్ సురేంద్రరెడ్డి, కోనంకి జనార్దన్ నాయుడు, మారయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాయకుడైతే కొమ్ములు వస్తాయని అలా కాకుండా ప్రతి ఒక్కరిని పలకరించాలని అన్నారు. ఇటీవల ఆలూరులో వైసిపి నాయకులు నిస్సాహయ స్థితిలో ఉన్నారని వారికి బూస్ట్, హర్లిక్స్, సెలెన్‌లు ఎక్కించాలని మరొక్కసారి వైసిపి విజయం సాధించాలంటే కార్యకర్తలను ఉత్తేజం చేయాలన్నారు. అలాగే మంత్రి జయరాంను జగనన్న పార్లమెంట్‌కు పంపుతానని గతంలో కూడా జగన్ చెప్పారని కాని జయరాం ఏదో పనిమీద ఉన్నట్లు తెలిపారని వారు వైసిపి కొనసాగుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సామాన్య కార్యకర్తకు ఆలూరు టికెట్ ఇవ్వడమంటే ఆశామాషా కాదని కాని జగనన్న జడ్పిటిసి టికెట్ ఇవ్వడం చరిత్ర అని అన్నారు.అలాగే జిల్లామహిళా సంఘం అద్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ ఎంతో న మ్మకంతో టిడిపిలో 30 ఏళ్లు పనిచేశామని కాని టిడిపి ఆదరించలేదని కాని వైసిపి నాయకులు జగనన్న తనకు జిల్లా పదవి ఇచ్చారని జగన్ లాగే తమ కుటుంబం కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు.అలాగే చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య మాట్లాడుతూ ఎంతమంది అడ్డువచ్చినా ఎదురొడ్డి నిలవాలని జగనన్న ఎవరికి టికెట్ ఇస్తే వారిని గెలపించే భాద్యత తమదని అన్నారు.బిసిలకు న్యాయం చేసిన ఘనత వైసిపిదని వారు అన్నారు.అనంతరం నేను సిద్ధం వాల్‌పోస్టర్లను జిల్లా నాయకులు, కోఆర్డినేటర్,మండల నాయకులు కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసిలు దొరబాబు, వైసిపి నాయకులు ఓబులేసు ,నాగప్ప, లోక్‌నాత్, చంద్ర, వెంకటేష్, మండల కన్వీనర్లు చిన్న ఈరన్న, మల్లికార్జున, కట్టెలగోవర్దన్, సొసైటి చైర్మన్ శ్రీనివాసులు, మల్లికార్జున, రామాంజినేయులు, రాఘవేంద్రరెడ్డి, పెద్దయ్య, లుముంబా, అరికెర వీరేష్, తిక్కన్న, శ్రీరాములు, రమేష్, బాపురం నాగరాజు, శివప్పగౌడు, డాక్టర్ కృష్ణమూర్తి, దిబ్బలింగ,నెట్టెప్ప, శ్రీధర్‌రెడ్డి, వీరభద్రరెడ్డి, తిప్పారెడ్డి, హరేరామ్, రామాంజినేయులు, శేకన్నమాదన్న సార్, నాగరాజు, వెంకటేష్,లు పాల్గొన్నారు.



నేను సిద్ధం వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

# ప్రతీ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి : ఎంపీపీ



సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతీ ఉద్యోగి తన ఉద్యోగ బాధ్యతలో భాగంగా పనిచేసే చోటునుండి మరొకచోటికి బదిలీ కావడం అనేది తప్పనిసరని మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. శనివారం బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా నాలుగున్నర సంవత్సరాలు పూర్తి చేసుకొని బదిలీపై అనంతపురం జిల్లాలోని లేపాక్షి మండలం ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ వాసుదేవ గుప్తాకు మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఘనంగా సన్మానం నిర్వహించారు. కడప జిల్లాలోని ఓబులవారి పల్లె మండలం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా బండిఆత్మకూరు ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన విజయ రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తనతోటి సహ ఉద్యోగులతో పాటు క్రింది స్థాయి ఉద్యోగులను సమన్వయ పరచుకొని ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నపుడే ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన ప్రతి సంక్షేమ పథకాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులందరు సమన్వయలోపం లేకుండా విధులు నిర్వహించినపుడే అర్హత ఉన్న ప్రజలందరికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన లబ్ది చేకూరడం జరుగుతుంద న్నారు. బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ వాసుదేవ గుప్తా మాట్లాడుతూ మండల స్థాయి అధికారుల, మండల ప్రజలందరి ఆధరాభిమానాలతో ఈ నాలుగున్నర సంవత్సరాలు విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రాగాల రమణ, ముంతల మధురాణి, సర్పంచ్ సంధ్య, జూటూరు సర్పంచ్ రామచంద్రుడు, పార్నపల్లె సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, భోజనం సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, అన్ని గ్రామాల పంచాయితి సెక్రటరీలు, ఏపీఓ వసుధ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి చేరుతున్న యువత



బీజేపీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ పథకాలు...పాలనను మెచ్చి బీజేపీలోకి వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. శనివారం బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కుటుంబాల యువకులతో పాటు మరికొంత మంది బీజేపీ పార్టీలో చేరారు. వీరికి అభిరుచి మధు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర నాథ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శులు లక్ష్మీరెడ్డి, శివసాయి, మండలాధ్యక్షులు గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ పార్టీలో శంకర్, కార్తీక్, రమేశ్, తదితరులు చేరారు.

**నూతన కమిషనర్‌కు పుష్పగుచ్చం ఇచ్చిన బీజేపీ:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిని బీజేపీ పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి, కార్యదర్శులు లక్ష్మిరెడ్డి, శివసాయి, ప్రసాద్‌రెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.




మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిని కలిసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్

# సంక్షేమాభివృద్దే ధ్యేయంగా పాలన అందించింది వైసిపినే : ఎమ్మెల్యే శిల్పా

- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా
- అక్కాచెల్లెమ్మలకు అండగా వైఎస్ఆర్ ఆసరా



ఆర్‌బికె కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్దే ధ్యేయంగా సుపరిపాలన అందించిన ఘనత ఒక్క వైసిపి ప్రభుత్వానిదేనని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంతో మండలంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు భూమిపూజ చేశారు. వడ్లరామాపురం గ్రామంలో రైతుభరోసా కేంద్రం ప్రారంభం, వడ్లరామాపురం నుంచి కొట్టాలచెరువుకు వెళ్లే రోడ్డుకు భూమిపూజ, ముస్లీం స్మశాన వాటికి కాపౌండ్ వాల్ ప్రారంభం, ముష్టపల్లి గ్రామంలో హెల్త్ సెంటర్ ప్రారంభం, ముష్టపల్లి నుంచి పెద్ద అనంతాపురం వెళ్లే రోడ్డుకు భూమిపూజ చేసిన అనంతరం సాయంత్రం వైఎస్సార్ ఆసరాలో పాల్గొన్నారు. గ్రామ నాయకులు, అధికారులు ఎమ్మెల్యే శిల్పాకు, సమన్వయ కర్త భువనేశ్వర రెడ్డి, యువ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ రైతులను అన్ని విదాలుగా ఆదుకొని వ్యవసాయాన్ని ఆదుకొనేం దుకు ప్రత్యేకంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శం గా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైసిపినే అని అన్నారు. రైతులకు అండగా నిలిచి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్ని, మెరుగైన వైద్యాన్ని గ్రామాల్లోనే అందించేందుకు హెల్త్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే మహిళలకు ఆసరాగా నిలిచి ఎంతోమంది అక్కాచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. నియోజకవర్గాన్ని ఇతర వాటికి ఆదర్శంగా తీర్చిదిద్దామని అన్నారు. ఏఓ విష్ణువర్దన్ రెడ్డి, ఎపిఎం పుల్లయ్య, కార్యదర్శి బాలు నాయక్, వడ్లరామాపురం గ్రామ సర్పంచ్ ఏసురత్నమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామి యాదవ్, వైస్ చైర్మన్ అబ్దుల్ రషీద్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల వంచన

## - ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి టీడీపీ నంద్యాల ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమ(ంత్రి జగన్ వదిలింది మెగా డిఎస్సీ కాదని దగా డిఎస్సీ అన్నారు. రాష్ట్రంలో 50,892 ఖాళీలు ఉంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని డిఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లుగా ఏమి చేయలేదని పేర్కొన్నారు. జగన్ నిర్వాకంతో దేశ వ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం కంటే ఏపీలో 24శాతం ఉందని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేజిక్కించుకుని యువతను మోసం చేసి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చితే జగన్ రాష్ట్రాన్ని గంజాయికి హబ్‌గా మార్చడన్నారు. తనసభ కోసం ఇంటర్ పరీక్ష వాయిదా వేసి చరిత్ర పుట్టల్లోకి ఎక్కిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని పరీక్షను వాయిదా వేయడమంటే విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగించడమేన్నారు.

## రూ.45 లక్షలతో

# అభివృద్ధి పనులు ప్రారంభం




అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణం 23వ వార్డులో రూ.45.5లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, ఇన్‌చార్జి పార్థసారధితో కలిసి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదల చేసిన రూ.20లక్షలు, మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.25.5లక్షలతో వార్డులో కాలువలు, సీసీ రోడ్లు, కల్వర్టు, పైప్‌లైన్ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నామని, అన్ని వార్డులలో ఆయా వార్డుల ప్రాధాన్య తను బట్టి దశలవారిగా పనులు చేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధిని చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో శశికళరెడ్డి, సునీత, పుల్లయ్య, మహే శ్వరీ, ఉశేనమ్మ, టైలర్ శీను, శిల్పా రమణ, తిక్కన్న, చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**చిరు వ్యాపారుల రుసుం ఇక నుండి రద్దు :** నంద్యాల మున్సిపల్ పరిధిలో ఇప్పటి నుంచి చిరు వ్యాపారులు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి ఇప్పటి నుంచి ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గృహంలో కలిసి మున్సిపాలిటీలో కౌన్సిల్‌లో చిరు వ్యాపారులకు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చిరు వ్యాపారులకు రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేశారన్నారు. ఇకనుంచి ఎవ్వరైనా అక్రమంగా రుసుం వసూలు చేస్తే చైర్మన్‌కు, అధికారులకు, కౌన్సిలర్లకు మీ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేయవచ్చన్నారు. శిల్పా కుటుంబం ప్రజాసేవలో 25సంవత్సరాలుగా శిల్పా సేవా సమితి ద్వారా సేవలు అందిస్తూ నేటికి కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు రహీం, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బేతంచెర్ల తహశీల్దార్‌గా ఆర్.జీవన్ చంద్రశేఖర్



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో తహశీల్దార్ బదిలీలు జరిగాయి.అందులో భాగంగా వై ఎస్ ఆర్ కడప జిల్లా అర్బన్ లో తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్. జీవన్ చంద్రశేఖర్ శనివారం బేతంచెర్ల తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.బేతంచెర్ల తహశీల్దార్ గా పనిచేస్తున్న వై. నరేంద్రనాథ్ రెడ్డి వై ఎస్ ఆర్ కడప జిల్లా మైదుకూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ఆయా శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా సాధారణ ప్రజల పనులను కూడా యధావిధిగా కొనసాగిస్తమని అన్నారు. ఎన్నికలలో రెవెన్యూశాఖ సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు.

### బేతంచెర్ల ఎంపిడిఓగా బివి.రవి ప్రసాద్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎంపిడిఓ బదిలీల్లో అనంతపురం జిల్లా అగలి మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న బివి. రవి ప్రసాద్ బేతంచెర్ల ఎంపిడిఓ శనివారం బాధ్యతలు చేపట్టారు. బేతంచెర్ల ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న వెంగన్న కనగనపల్లె మండలానికి బదిలీపై వెళ్లారు.

## మద్దిలేటయ్య క్షేత్రం ఆదాయం రూ.2.55 లక్షలు

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిమి దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు ,పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు,సేవ టికెట్లు,లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ.2,55,901 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ డి. పాండురంగారెడ్డి ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు తెలిపారు.



## డోన్ ఎంపిడిఓగా ఏవి.శ్రీనివాసులు బాధ్యతలు

**డోన్, మేజర్‌న్యూస్ః** బదిలీల ప్రక్రియలో భాగంగా దీర్ఘకాలంగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల బదిలీలో డోన్ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో అనంతపురం జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఏవి.శ్రీనివాసులు శనివారం డోన్ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు.

## మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

### : మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ



**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వదిలింది మెగా డిఎస్సీ కాదని దగా డిఎస్సి అని ఆలూరు టిడిపి ఇంచార్జి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ అన్నారు.రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయుల పోష్టులు కాలి ఉంటే జగన్ 6100 పోష్టులు వదిలారని అన్నారు.అంటే జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను వంచించారని అన్నారు.దే శ వ్యాప్తంగా 11శాతం నిరుద్యోగ యువకులుంటే రాష్ట్రంలో 24 శాతం ఉన్నారని అన్నారు.కల్తీ మద్యం అమ్మకాలతో ఆంధ్రప్రదేశ్ కాస్త మధ్యాంధ్రప్రదేశ్‌గా మారిందని గంజాయి ఉత్పత్తిలో నంబర్‌వన్‌గా రాష్ట్రాన్ని చేశారని అన్నారు.ఉద్యోగ అవకాశాలు కల్పించలేని జగన్ చేతకాని తనంతో రాష్ట్రంలో 1745 మంది నిరుద్యోగులు బలవన్మరణం చెందారని అన్నారు.ఏపిలో పోలీసులు గంజాయితో పట్టుబడ్డ సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఇలా జగన్ నియంత పాలన చేస్తున్నారని వారు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

## సర్వే చేస్తాం రండన్నారు.. చేతులెత్తేశారు..!!

★ రియల్టర్లపై దురుసు మాటలతో సర్వేయర్

★ తహశీల్దార్ సన్మానం సభ ముందు వాగ్వాదం



వాగ్వివాదం చేసుకుంటున్న దృశ్యం

**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఏళ్ల క్రితం వేసిన వేంచర్‌లో పాతిన రాళ్లను తొలగించారు.. సదరు వేంచర్‌పై పిర్యాదు వచ్చింది.. సర్వే చేయిస్తాం.. రండి అంటూ నోటీసులు అందించిన అధికారులు .. తీరా నోటీసు దారుల అక్కడికి చేరుకున్నా సర్వేయర్ బృందం రాకపోవడంతో రియల్ వ్యాపారులు తాశీల్ధారు కార్యాలయం చేరుకున్నారు.. శనివారం అక్కడ ఎంపిపి సమావేశ భవనంలో మరీ కొద్దిసేపట్లో బదిలీపై వెల్లిన తాశీల్ధారుకు సన్మాన కార్యక్రమం పెట్టుకున్న చోట రియల్ వ్యాపారులు , సర్వేయర్ మధ్య మాటల యుద్ధం మొదలైంది.. అంతకు ముందుగా రియల్టర్ ఒకరైన ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠ, ఆల్ ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు మల్లెల ఆల్‌ఫ్రేడ్ రాజులు చరవాణిలో తమకు నోటీసులు అందించి సర్వే ఎందుకు చెయ్యకుండా ఉన్నారని ప్రశ్నించడంతో రెవిన్యూ సర్వేయర్ వారిపై లెక్కలేని తనంగా సమాదానం సరైనది ఇవ్వకుండా నోరు పారేసుకున్నారు దీంతో నోటీసులు అందుకున్న ఏడుగురు తో వాగ్వాదం చోటుచేసుకుంది.. అయినా సరే సర్వేయర్ తను తగ్గేదేలేదు అన్నట్టు వ్యవహరించడంతో రచ్చ మరింత పెరిగింది.. అక్కడే ఉన్న ఓ విఆర్ఓ కలగజేసుకుని పరిస్థితిని సర్దిచేశారు..

## నిరుద్యోగుల్ని మోసం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె మేజర్,న్యూస్ః** నిరుద్యోగుల్ని మరోసారి మోసం చేయడానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సిద్ధమయ్యారని బనగానపల్లె మాజీ శాసన సభ్యుడు బిసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మెగా డి.ఎస్.సి పేరుతో నిరుద్యోగులను మరోసారి మోసం చేయడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సిద్ధమయ్యారని అన్నారు. 50892 ఖాళీలుంటే 6100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమేనని అన్నారు. డి.ఎస్.సి పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని రెండు నెలల ముందు కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. జనవరి 1న జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని నాలుగున్నరేళ్లు కాలయాపన చేశార న్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50892 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటాన్ని అయితే జగన్ రెడ్డి కేవలం 6100 పోస్టుల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నా రన్నారు. సరైన సమయంలో నోటిఫికేషన్లు రాక రాష్ట్రంలో 1745 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. టీడీపీ రాష్ట్రానికి పెట్టుబడులకు హబ్‌గా మారిస్తే జగన్ మోహన్ రెడ్డి గంజాయికి హబ్‌గా మార్చారన్నారు. జగన్ రెడ్డి పాలన అరాచక పాలనకు నిదర్శనమని అధికార వైకాపా నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్లింగ్ జరుగుతుందని ఈ గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. విద్యార్థుల జీవితా లతో జగన్ మోహన్ రెడ్డి ఆడుకుంటున్నారని ఆయన విమర్శించారు. జగన్ సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షను వాయిదా వేయడం దారుణమన్నారు. విద్యార్థులకు జగన్ మామ కాదని సైకో మామ అని అన్నారు. జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షలనే వాయిదా వేశారని వారికి ప్రమాద ఘటికలు దగ్గరపడ్డాయన్నారు.

## ఎమ్మిగనూరులో ఉద్యోగం చెయ్యడం ఆనందదాయకం

★ తహశీల్దార్ ఆంజనేయులు



**ఎమ్మిగనూరు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నేను రైతుబిడ్డను.. ఇక్కడే చదువుకున్నా.. ఉన్నతంగా సెక్రేటరేట్‌లో ఉద్యోగం చేశా.. అయినా అక్కడ లుని ఆనందం మన ఊరులో.. మన మనుషుల మధ్య ఉద్యోగం చెయ్యడంఎంతో ఆనందదాయకంగా ఉందంటూ ఎమ్మిగనూరు తాశీల్ధార్ ఆంజినేయులు పేర్కోన్నారు.. ఎన్నికల నియమావళి అనుసంచి జరిగిన బదీల్లో బాగంగా ఎమ్మిగనూరు నుండి అనంతపురం జిల్లా తాడిపత్రికి బదిలీ అయిన ఆయనను రెవిన్యూ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తానకున్న అనుబవంతో ఇక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాకింది ఉద్యోగులతో సమన్వయం చేస్తూ ఉద్యోగదర్మాన్ని నిర్వహించానన్నారు.. ఇక్కడున్న ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తనకు ఎంతగానో సహకారం అందించారని ఏ రోజు తన ఉద్యోగంపై పని ఒత్తిడి పెట్టలేదన్నారు. మండల వైకాపా అద్యక్షులు బిఆర్ బసిరెడ్డి మాట్లాడుతూ తాశీల్ధారుగా ఆంజినేయులు చేసిన సేవలు బాగున్నాయన్నారు.. ఎన్నికలు అయ్యాక మరోమారు ఆంజినేయులు తాశీల్ధారుగా ఇక్కడి ప్రజలకు మరింత సేవలు చేసేందుకు రావాలనే ఆకాంక్షను తెలిపారు. అనంతరం తాశీల్ధార్‌ను ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ ఆహమ్మద్, టౌన్బ్యాంక్ చైర్మన్ కొమ్ము రాజశేఖర్, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపా అధ్యక్షులు రియాజ అహమ్మద్ , కోటేకల్లు, కడివెల్ల సర్పంచులు లక్ష్మన్న, రంగస్వామి, డిటి శ్రీదేవి, ఆర్ఐ గురురాజరావు, తదిలరులు పాల్గొన్నారు.

### దగా డీఎస్సీ కాదు..

## యువతకు మెగా డీఎస్సీ కావాలి

- సీఎం జగన్ ఇన్నాళ్లు కాలయాపన చేసి, ఎన్నికల ముందు నిరుద్యోగులు గుర్తొచ్చారా?
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోనిటౌన్, మేజర్‌న్యూస్:** దగా డీఎస్సీ కాదు వేలాదిమంది ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకి మెగా డీఎస్సీ కావాలని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అదిగో మెగా డీఎస్సీ ఇదిగో మెగా డీఎస్సీ అంటూ ఊరించి నాలుగున్నర ఏళ్ల తర్వాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. మెగా డీఎస్సీ పేరుతో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేస్తోందని విమర్శించారు. ఇన్నాళ్లూ కాలాయపన చేసి, తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి సీఎం జగన్ కు నిరుద్యోగులు గుర్తొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో దాదాపు 51 వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఇది నిరుద్యోగులను, ప్రజలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు.



మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

నిరుద్యోగ శాతం దేశంలో 11శాతం ఉంటే, అదే ఏపీ రాష్ట్రంలోనైతే అది 24 శాతంగా నమోదు కావడం సిగ్గు చేటన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్రప్రదేశ్ గాను, గంజాయి ఉత్పత్తిలో నెంబర్ వన్ రాష్ట్రంగా గంజాయాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందని విమర్శించారు. ఏపీలో విచ్చలవిడిగా గంజాయి దొరకడం వల్లన యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి హయాంలో ఏపీలో పెట్టుబడులు తేవడంలో ప్రథమస్థానంలో ఉంటే, ప్రస్తుత వైసీపీ పాలనలో మాత్రం గంజాయి రవాణాలో ఏపీలో ప్రథమస్థానంలో నిలిచిందని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు జగన్ మాయమాటలను ప్రజలు, నిరుద్యోగ యువత నమ్మొద్దు అని సూచించారు. రాష్ట్రంలోని అన్నివర్గాల వారిని వైసీపీ ప్రభుత్వం నిండా ముంచేసిందన్నారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులకు అండగా టిడిపి పార్టీ నిలుస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజులలో ప్రజా ప్రభుత్వమైన టిడిపి – జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మీనాక్షినాయుడు జోస్యం చెప్పారు.

సూర్య
ఆదివారం | 04 ఫిబ్రవరి 2024

# వైసిపి ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది

## డోన్ నియోజకవర్గ యువనేత ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి సిద్ధం అంటుందని, రాష్ట్రంలోని ప్రజలు కూడా వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారని, వైసిపికి కౌంట్‌డౌన్ మొదలైందని డోన్ నియోజకవర్గ టిడిపి యువనేత ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి అన్నారు. బాబుష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ టిడిపి అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని 22వ వార్డు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజక వర్గం టిడిపి యువనేత ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, రాష్ట్ర టిడిపి ఎస్సిసెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. అనంతరం ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు తాము సిద్ధమని జగన్‌రెడ్డి, వైసిపి నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా ఓడించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి అహంకారానికి, వైసిపి అరాచక పాలన స్వస్తి పలకడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని


కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు

నాశనం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలకు అవసరంలేదని, గత ఐదేళ్ళపాలనలో వైసిపి ప్రభుత్వం ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదని, అదే టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యే వన్నారు. కావున త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని సాగనంపడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పట్టణ కమిటీ నాయకులు ఉడుములపాడు నాగేంద్ర, పట్టణ టిడిపి బీసి సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, దస్తగిరి, షేక్షావలి, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, పట్టణ టిడిపి బీసిసెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్, ఐటిడిపి పీరా, బోయ వీరాంజినేయులు, ఫోటో శ్రీను, కన్నపకుంట గోవిందరెడ్డి, పాలరాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి పొలానికి సర్వే చేయించండి

### – జేసీకి వినతిపత్రం

**మహానంది, మేజర్‌న్యూస్‌:** మహానంది క్షేత్ర స్వామి భూములకు సర్వేయర్‌ను నియమించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి ఆలయ అధికారులు వినతిపత్రం అందజేశారు. శనివారం నంద్యాలలోని జేసీ కార్యాలయంలో ఆయనను మహానంది ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి కలిసి ఆలయ భూములను సర్వే చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జేసీ సర్వేయర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలు వేద ఆశీర్వచనాన్ని అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.


జేసీని సత్కరిస్తున్న ఆలయ ఈఓ

# జిల్లా కలెక్టర్‌కు వేద ఆశీర్వచనం


జిల్లా కలెక్టర్‌కు ప్రసాదాలు అందిస్తున్న ఈఓ, వేద పండితులు

**మహానంది, మేజర్‌న్యూస్‌:** నంద్యాల జిల్లా కలెక్టర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులుకు మహానంది దేవస్థానం నుండి వేద ఆశీర్వచనాన్ని అందించారు. శనివారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, ముఖ్య అర్చకులు మావిల్లపల్లి అర్జునశర్మలు వేద ఆశీర్వచనాన్ని అందించగా ఈఓ దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహానంది క్షేత్రం గురించి తెలుసుకున్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల ఆధ్యక్షుడిగా కోగిలతోట వీరేశ్ ఎన్నిక

**హొళగుంద, మేజర్‌న్యూస్‌:** ఎమ్మార్పీఎస్ మండల ఆధ్యక్షుడిగా కోగిలతోట వీరేశ్‌ను ఎన్నికున్నారు. జాతీయ ఆధ్యక్షుడు ఆర్జే ప్రకాశ్ ఆదేశాల మేరకు తాలూకా ఆధ్యక్షుడు కత్తి రామాంజినేయులు ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. తాలూకా సహాయ కార్యదర్శిగా ఎల్లార్తి మహేశ్,మండల కోఆర్డినేటర్‌గా గోవర్దన్, ఉపాధ్యక్షుడుగా తప్పేట మల్లికార్జునలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులను సత్కరించారు. ఈ కార్యాక్రమంలో బహుజనటైమ్స్ ఎండి దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు చిన్నహ్యాట మల్లికార్జున, ఎమ్మార్పీఎస్‌నాయకులు వార్డుమెంబర్ వీరేశ్, చెన్నప్ప, నాగరాజు, దూళిప్ప, వెంకటేశ్, మంహన్న, మహలింగఇ శేఖరన్న,ˊహనుమంతు, చిన్నవీరేశ్, మారేశ్, బసవరాజు, వన్నూరప్ప పాలోగన్నారు.


నూతన కమిటిని ఎన్నుకున్న దృశ్యం

# హొళగుంద ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన అజాద్



**హొళగుంద, మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.ఆజాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు.సార్వత్రిక ఎన్నికల బదిలీ సందర్భంగా సత్యసాయి జిల్లా రోడ్ల మండలం ఎంపిడిఒగా పనిచేస్తున్న ఆయనను ఇక్కడికి,ఇక్కడ ఎంపిడిఒగా పని చేసినా సుహాసినమ్మను అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు.బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒ ఆజాద్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నావంతుగా విధులను నిర్వహించి అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు.

# శివదీక్ష దుస్తులు పంపిణీ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని హరిజనవాడకు చెందిన శివ, ఈశ్వరయ్యలకు చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో దాతలు నాగనందయ్య, చంద్రశేఖర్ దంపతులచే శివదీక్ష దుస్తులను పంపిణీ చేశారు. పేదవారు దీక్షలు వేసుకోవాలనుకున్నా వేసుకోలేని వారికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వాసు కోరారు.


శివదీక్ష దుస్తులను పంపిణీ చేస్తున్న దాత చంద్రశేఖర్ దంపతులు

# టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోటీడీపీ విజయం సాధిస్తుంది..అధికారం చేపట్టడం ఖాయమని టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య అన్నారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని వందవాగలి గ్రామంలో శుక్రవారం జయహో బీసీ కార్యాక్రమం విజయవంతం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజికవర్గం నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు,బీసీ నాయకులు పెద్ద ఎత్తున హజరై బీసీలు ఎదుర్కోటుంన్న సమస్యల గురించి మాట్లాడుతూ బీసీలకు చట్టం అమలు చేసేది నారాచంద్ర బాబునాయుడని చెబూతూ నాయకులు ప్రశంగించడంతో ప్రజల్లో టీడీపీపై నమ్మకం ఏర్పడిందన్నారు.ప్రజలు పార్టీ తాలుకా ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ వెంట ఉన్నారని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారు సుజాతమ్మ ఎమ్మెల్యేగా గెలుస్తారన్నారు.


మాట్లడుతున్న టీడీపీ నాయకులు

కార్యాక్రమాన్ని విజయవంతం చేసినా పార్టీ నాయకులకు, కార్యాకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్,మైనార్టీ కార్యాదర్శి మహమ్మద్ ఆదాం, మాజీ జడ్పిటిసి సభ్యుడు రామలింగరెడ్డి, సత్యానారాయణరెడ్డి, వీరేంద్ర, ఐటిడీపీ హనుమంతు, మంజునాథగౌడ్, తిక్కస్వామి, వీరన్న పాల్గొన్నారు.

### అభివృద్ధి జరగాలంటే

# తెలుగుదేశం పార్టీ గెలవాలి


నందికుంటలో కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్‌:** గ్రామాల్లో అభివృద్ధి జరిగి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య తెలిపారు. శనివారం మండలంలోని బావాపురం, నందికుంట గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంను మండల కన్వీనర్ నారపు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మానిఫెస్టో పత్రాలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వావరు మాట్లాడుతూ వైయస్ఆర్ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరుగలేదన్నారు. అక్రమ కేసులు పెట్టడం తప్పా అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక కూలీ బాట పట్టినట్లు తెలిపారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెంచినట్లు తెలిపారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్ధతుగా ప్రజలు నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్యాపిలి ఎంపిడిఓగా

# సాయిమనోహర్ బాధ్యతలు స్వీకరణ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్ర ఎన్నికల కమీషన్ మూడు సంవత్సరాల పాటు ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే ప్యాపిలి ఎంపిడిఓగా విధుల్లో ఉన్న ఫజుల్‌రహిమాన్‌ను కడప జిల్లా మైదుకూర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సత్యసాయి జిల్లా, బత్తలపల్లి మండలం నుండి బదిలీ అయ్యి, నూతనంగా ప్యాపిలి ఎంపిడిఓగా సాయిమనోహర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.


సాయిమనోహర్

### ధర్మకర్తల మండలికి

# దరఖాస్తు చేసుకోండి

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని శ్రీ భేమేశ్వర స్వామి దేవస్థానం (మూలమఠం)నకు ధర్మకర్త మండలి ఏర్పాటుకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ ఈఓ టి.రామాంజ నేయ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పది రోజుల్లోగా దరఖాస్తులను రైతునగరం శివసాయి గ్రీన్ హౌస్ నందు గల దేవాదాయ శాఖ కార్యాలయం నందు అందజేయాలన్నారు. దరఖాస్తు వెంట ఆధార్ కలర్ జిరాక్స్, కులం సర్టిఫికెట్, పోలీసు సర్టిఫికెట్ మరియు గజిటెడ్ అధికారిచే సంతకం చేసిన దరఖాస్తులు కార్యాలయంలో అందజేయాలన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ అజెండా: ఎమ్మెల్యే

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ అజెండా అని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో రూ.23.94లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.84లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు భూమి పూజ చేశారు. సర్పంచ్ సలహాదారుడు గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, సచివాలయం కన్వీనర్లు డాక్టర్ రంగారెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. సచివా లయ వ్యవస్థ ద్వారా ప్రజల ముగింటకే పాలన అందిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, మండల ఇంజనీర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు రామాంజ


వైఎస్సార్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

నేయులు, వెంకటేష్, హెల్త్ కార్యదర్శి నాగేంద్రమ్మ, వైస్ ఎంపీపీ మల్లి కార్జునరెడ్డి, వైసీపీ నాయకులు మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనువడు చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ హను మంతు, వైసీపీ నాయకులు నాగభూషణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బసిరెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, ఎంపీటీసీ జల్లా సుంకన్న, స్థానిక నాయకులు మునిరెడ్డి, గిడ్డయ్య, రామాంజి, రామక్రిష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌ని కలిసిన బీజేవైఎం నేతలు



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ ను బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి శనివారం హైదరాబాదులో కలిశారు. భారతీయ జనతా పార్టీ యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన దినేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేవైఎం ను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యువతకు చేస్తున్న అన్యాయన్ని ప్రజల్లోకి తీసుకెల్లాలని సూచించినట్లు దినేష్ రెడ్డి తెలిపారు.

## విధుల్లో చేరిన ఎంపీడీవో



**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** చాగలమర్రి మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రెడ్డి. రానున్న శాసనసభ లోక్సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమిషన్ సొంత జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవోల,తహసిల్దార్లకు బదిలీ చేపట్టింది. ఈ బదిలీల్లో భాగంగా చాగలమర్రి మండలం ఎంపీడీవో గా పని చేస్తున్న షేక్ మహబూబ్ దోలాను సత్యసాయి జిల్లా నల్లమడ మండలానికి బదిలీ చేయగా అయన స్తానంలో వైఎస్ఆర్ జిల్లా ముద్దనూరు మండలంలో ఎంపీడీవో గా పని చేస్తున్న ఎస్ సూర్యనారాయణ రెడ్డిని చాగలమర్రి ఎంపీడీవో గా బదిలీ చేశారు. సూర్య నారాయణరెడ్డి శనివారము ఏవో భరణి కుమారి నుండి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

## టిడిపికి భారీ షాక్..

### వైసీపీలో చేరిన గ్రామ మాజీ సర్పంచ్, 200 మంది కార్యకర్తలు



**పాములపాడు మేజర్ న్యూస్ :** నందికొట్కూరు నియోజకవర్గంలోని టిడిపి పార్టీకి శనివారం భారీ షాక్ తగిలింది. పాములపాడు గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ విజయసింహారెడ్డి,200 మంది కార్యకర్తలతో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర శాప్ చైర్మన్ మరియు వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో టిడిపిని విడి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. విజయసింహారెడ్డి వెంట జిల్లా బిసి సంఘం నాయకులు ఎస్ ఆర్ గోపాల్, జిల్లా నీటి సంఘం మాజీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్ కుమార్ రెడ్డి, చెలిమెల్ల మాజీ సర్పంచ్ లు రామిరెడ్డి, భూషణం, ఆర్యవైశ్య నాయకులు సత్యమయ్య,మహేష్, శ్రీను, పాములపాడు సర్పంచ్ మేకల భాగ్యమ్మ కుమారులు రాజశేఖర్, ఆనంద్,మొహమ్మద్ గని, తదితరులు వైసీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కార్యదర్శి మధుసూదన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల ఎంపీడీవోగా సోనుబాయి



**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గోనెగండ్ల ఎంపీడీవో గా సోనుబాయి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ అనంతపురం జిల్లాకు బదిలి అయ్యారు. ఆనం తపురం జిల్లా మడకశిర మండలం లో పనిచేస్తున్న సోనుబాయి ని గోనెగండ్ల మండలంకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోనుబాయి మాట్లాడుతూ మం డలంలో వలసలు ఎక్కువగా ఉన్నాయని అందుకు గాను ఉపాధి పనులు సకాలంలో కల్పించి వలసల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు సక్రమంగా జరిగే విధంగా చూస్తామన్నారు.

## ప్రజా సంక్షేమం గ్రామాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి వైసీపీ పాలన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బాబు రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎం పెండేకల్ గ్రామంలో వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను వారు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మూర్తుజా వలి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ,మాజీ మద్దిలేటిస్వామి ఆలయ చైర్మెన్ బి.నాగేశ్వర రెడ్డి నాయకులు సురేంద్ర నాథ్ రెడ్డి,గుని నాగరాజు, దస్తగిరి,గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి,సర్పంచ్ ముచ్చు రామక్క,ఎంపిటిసిమహేశ్వరమ్మ,మురళీధర్ రెడ్డి,కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేద్దాం

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను పల్లెకు పోదాం పదా కార్యక్రమం ద్వార ప్రజలందరికీ తెలియజేయాలని నంద్యాల జిల్లా కో కన్వీనర్ రామకృష్ణా రెడ్డి అన్నారు. శనివారంనాడు స్థానిక బీజేపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బనగానపల్లె మండలంలోని గ్రామాలలో ఈ నెల 9,10,11 మూడు రోజులు భారతీయ జనతాపార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలందరికీ తెలియజేసేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివక్రిష్ణ, కన్వీనర్ శ్రీరాములు, మండలాద్యక్షుడు యాదగిరి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో టిడిపి జెండాను ఎగరేస్తాం

### - మాజీ ఎమ్మెల్యే బుడ్డా
### - బిసిల ద్రోహి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




జయహో బిసి సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూర, మేజర్‌న్యూస్:** నా బిసి, నా ఎస్సీ, నాఎస్టీ అంటూ నమ్మక ద్రోహం చేసిన ఏకైకా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, సైకో పాలనను సాగనంపుతూ ప్రజల ఆశీర్వాదంతో తెలుగుదేశం జెండాను ఎగురవేస్తామని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వెంగళరెడ్డిత నగర్‌లో జయహో బిసి సభ నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరు కాగా బుడ్డాకు బిసి నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుకుగా పూలేవిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జయహోబిసి కార్యక్రమానికి అధిక సంఖ్యలో బిసిలు హజరై భారీ ర్యాలీ నిర్వహించారు. బుడ్డా మాట్లాడుతూ నాబిసి, నా ఎస్సీ, ఎస్టీ అంటూనే తీరని ద్రోహం చేసిన ఏకైక వ్యక్తి జగన్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాలు, బిసిలపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. అధిక శాతం ఉన్న బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వారి సంక్షేమానికి గండికొట్టారని అన్నారు. నేడి బిసిలంతా ఏకమై రాజ్యాధికారంవైపు అడులుగులు వేస్తున్నారని, బిసిల అభివృద్ది జరగాలంటే కేవలం టిడిపితోనే సాధ్యమని, టిడిపి ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ హాయంలో బిసిలకు న్యాయం చేసి వారి సంక్షేమా భివృద్ధికి కృషి చేసిన ఏకైక పార్టీ టిడిపినే అని అన్నారు. బిసిలంతా ఏకమై సైకో పాలననను సాగనంపి సైకిల్‌ను స్వాగతించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిడి పి రాష్ట్ర బిసి సెల్ కోఆర్డినేటర్ తిరుపాలు బాబు, కురవ సాధికార సభ్యులు కురువ శివప్రసాద్, కురువ మహా నంది, టిడిపి నాయకులు వేణు, శివప్రసాద్ రెడ్డి, టిడిపి నాయ కులు, కార్యకర్తలు, బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు



ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ట్రోఫీని బాలురకు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్:** జనవరి 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగిన జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పద్మావతినగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



బాలికలకు ట్రోఫీని అందజేస్తున్న జాయింట్ కలెక్టర్

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతి ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ బహుకరించారు. ఈకార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషన్ నిరంజన్‌రెడ్డి, ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, పాఠశాలల పీఈటీలు, మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో మెరుగైన ఉపాధి అవకాశాలు




**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** వృత్తి విద్యలో విద్యార్థినీలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని మోడల్ కళాశాల ఒకేషనల్ ఉపాధ్యాయురాలు ఇంద్రాణి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆశాజ్యోతి ఆదేశాల మేరకు శనివారం విద్యార్థినీలకు ఇండస్ట్రీ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రాణి మాట్లాడుతూ విద్యార్థినిలకు వృత్తి విద్యలో మెలుకువలు పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. పట్టణంలోని గార్మెంట్స్, టైలరింగ్ ,బేకరీ, ఫాన్సీ కార్నర్, అంగళ్లకు వెల్లి వాటి గురించి విద్యార్థినిలకు వివరించారు. సర్వ శిక్ష అభియాన్ వారి సౌజన్యంతో వృత్తి విద్యాకోర్సులల్లో ప్రవేశం కల్పించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఒకేషనల్ విద్యా కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. వృత్తి విద్యా కోర్సులను పూర్తి చేసిన విద్యార్థినిలకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని అన్నారు. వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వారు సొంతంగానే ఉపాది ఏర్పాటు చేసుకునే అవకాశం వృత్తి విద్యా కోర్సుల ద్వారా లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడి, నిరుద్యోగులుగా మారకుండా ఉండడానికి, విద్య అనంతరం వారికి ఇష్టమైన రంగంలో ఉపాధి మార్గాన్ని ఎంచుకుంటే భవిష్యత్తుకు బాట పడుతుందని తెలిపారు.వృత్తివిద్యా కోర్సుల అనంతరం వీరు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని వివిధ పరిశ్రమలను ఏర్పాటు చేసుకునే సౌకర్యం కూడా కలుగుతుందన్నారు. కుట్లు అల్లికలు మగ్గం టైలరింగ్ బేకరీ ఫ్యాన్సీ స్టోర్స్ తదితర రంగాలలో విద్యార్థినీలు ఉపాధి పొందడానికి ఇండస్ట్రీ విజిట్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇండస్ట్రీ విజిట్ కార్యక్రమానికి సహకరించిన ఆయా యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నలిని ,ప్రవీణ, మోడల్ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరు : బీవీ



**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏపీలో టీడీపీ విజయాన్ని ఎవ్వరు ఆపలేని వచ్చేది టీడీపీ ప్రభుత్వమే నని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కులుమాల గ్రామంలో బీవీ పర్యటించారు. గ్రామంలో బాబు షుట్యరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు, నిరుద్యోగులకు, యువతకు మహిళలకు చేసే అభివృద్ధి పనులను గురించి వారికి వివరించారు. గ్రామ ప్రదాన కూడళ్లలో ప్రజల నుద్దేశించి బీవీ ప్రసంగిస్తూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. ఆయన కుమారుని పనిఅయిపోయిందని మరో వ్యక్తిని తీసుకువచ్చి రంగంలో దింపారు అయితే ఆయన పనికూడా సాగదని మరో మహిళను తీసుకువచ్చి ఎన్నికల రంగంలో దింపేందుకు వైసీపీ చూస్తుందని ఆయన అన్నారు. జగన్ చేస్తున్న ఈ ఎత్తుగడలు ఈ సారి ఎన్నికలలో సాగవని ఆయన అన్నారు. ఈ సీఎం జగన్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమైందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అయిన ప్పటికి సమస్యను పరిష్కరించేందుకు అధికార పార్టీ నాయకులు మందుకు రాక పోవడం దారుణం అన్నారు. రైతులకు వైసీపీ పాలనలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను టీడీపీ హయాంలో ఎంవీఎస్ స్కీం ప్రకటించి రూ. 13.50 కోట్ల నిధులకు కూడా విడుదల చేశాం అయితే ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. జగన్ ప్రభుత్వం నిలిచిన పనులు ఇప్పటికైన చేపట్టి మం డలంలోని 11 గ్రామాలకు తాగునీటి సమస్య ను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీరాసాహెబ్, తిరువతయ్యానాయుడు, కులుమాల రామ దు చాంద్ బాషా, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రంగస్వామినాయుడు, రాంపురం రఫీక్, రమేష్నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహోబిలేశుని ఉత్సవ పల్లకికి ఘన స్వాగతం

## అహోబిలేశ్వరులకు పూజలు నిర్వహించిన ప్రముఖులు


పూజలు నిర్వహిస్తున్న డీఎస్పీ వెంకటరామయ్య బృందం, విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ దంపతులు

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి చేరుకున్న ఉత్సవ పల్లకికి నంద్యాల విజయ పాల డైరీ చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి దంపతులు, కమిషనర్ రమేష్ బాబు లు తదితరులు గ్రామ పట్టణ పెద్దలు, పుర ప్రముఖులు, నాయకులు ఉత్సవ పల్లకికి భాజభజంత్రీలతో ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోకి వచ్చిన ఉత్సవ పల్లకిని నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న తెలుపుపై ఆశీనుల్ని చేశారు. అనంతరం ఎస్ వి జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి పూజ నిర్వహించారు. అలాగే డీఎస్పీ వెంకటరామయ్య, ట్రైనింగ్ డిఎస్పి రఘువీర్ దంపతులు, పట్టణ సిఐ రమేష్ బాబు, ఎస్సైలు షేక్ నగీనా, వెంకట్ రెడ్డి, ఎ ఎస్ ఐ నాగమల్లేశ్వర్ రెడ్డి లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సబ్ ట్రెజరీ కార్యాలయ సిబ్బంది ఉత్సవ పల్లకి కి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉత్సవ పల్లకి పట్టణ చేరుకోవడంతో పట్టణంలో ఎక్కడ చూసినా తిరుణాల వాతావరణం నెలకొని ఉంది.

# భూ కబ్జాల ఆరోపణలను నిరూపించటానికి సిద్ధం

## – గౌరు దంపతులు


సమావేశంలో మాట్లాడుతున్న గౌరు దంపతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై తాము చేసిన భూకబ్జాల ఆరోపణలను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని గౌరు దంపతులు అన్నారు. శనివారం నగరంలోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి విలేఖరులతో మాట్లాడారు. దూపాడు 139సర్వేల, లక్ష్మీపురం 789సర్వేలో హరినాథ్‌రెడ్డి ఎన్‌ఆర్‌ఐ ప్లాట్‌ను కబ్జా, ఓర్వకల్లు మండలం వక్ఫ్‌బోర్డు భూమి ఇలా చాలా ఉన్నాయనన్నారు. 6సార్లు ఎమ్మెల్యే అంటూ చెప్పుకుంటున్న కాటసాని పాణ్యం నియోజకవర్గంలో ఏం చేశారో చెప్పాలన్నారు. టీడీపీ హయాంలో గోర్వకల్లు రిజర్వాయర్‌ను రూ.115కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. మీరు, మీ అనుచరులు చేసిన కబ్జాలపై బాధితులతో కలిసి ఏనీ టైమ్ చర్చకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఓర్వకల్లు మండల నాయకులు పాలకొలను సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పెరుగు పురుషోత్తంరెడ్డి, దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మాదేష్ పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతి టిడిపితోనే

## భూమా అఖిలప్రియ


జయహో బీసీ సభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని, బీసీల ప్రగతి టిడిపి తోనే సాధ్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం తన కార్యాలయ ఆవరణంలో జయహో బీసీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల కోసం తెదేపా పథకాలను అమలు చేస్తే వాటిని వైకాపా రద్దు చేసింది అన్నారు. చంద్రన్న పెళ్లి కానుక, చంద్రన్న బీమా, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, బీసీ ఆదరణ తదితర పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక వాటిని రద్దు చేశారన్నారు. బీజేపీ అభ్యున్నతికి పాటుపడేది తెదేపా ఒక్కటేనని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక్క పిలుపుతో ఎంతోమంది బీసీలు తెదేపాలో చేరారని రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరార న్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేశారనీ అఖిలప్రియ ఆరోపించారు. బీసీలకు కావాలంటే గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే బీసీల ప్రగతి అన్నారు. ఈ సంద ర్భంగా భార్గవ్ రామ్,జగత్ విఖ్యాతి రెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాష,జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు ,మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, నన్నే బాయ్ గారి జిలాని, మిట్టపల్లి నాగేశ్వరరావు యాదవ్ తదితరబీసీ సోదరులు పాల్గొన్నారు.

# లా అండ్ ఆర్డర్‌కు కట్టుబడి ఉండాలి

## డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు లా అండ్ ఆర్డర్‌కు కట్టుబడి ఉండాలని, పోలింగ్ సమయంలో ఏవైనా అల్లర్లు సృష్టిస్తే సహించేదిలేదని డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతమైన చిగురుమానుపేట నందు శనివారం స్థానిక ప్రజలతో పబ్లిక్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల జరిగే సమయంలో సమస్యలకు, అల్లర్లకు, నేరాలకు అవకాశం లేకుండా చట్టానికి లోబడి ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా, సైబర్ నేరగాళ్ళ మాయమాటలకు మోసపోకుండా ఆన్‌లైన్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ యాప్‌లతో మరింత జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పార్టీలో చేరుతున్న దృశ్యం

## పంప్‌హౌస్ గూడెం కొట్టాల ప్రజల

# సమస్యలు పరిష్కరిస్తా: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని 43, 44వవార్డుల పరిధిలోని అశోక్‌నగర్ పంప్‌హౌస్ గూడెం కొట్టాల ప్రజల సమస్యలను తాను తప్పకుండా పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ హామీ ఇచ్చారు. గూడెం కొట్టాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులందరూ టీజీ భరత్‌కు మద్దతు ఇచ్చి పార్టీలో చేరారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఇళ్ల కోసం కొన్నేళ్లుగా పోరాడుతున్న వీరి సమస్యను తాను గెలవగానే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ విషయంపై యువగళం పాదయాత్ర సందర్భంగా నారాలోకేష్‌తో చర్చించినట్లు ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వీరందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. కనీక మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద హుసేన్, చిన్నహుసేన్, సయ్యద్‌హుసేన్, కమాల్, యేసు, హరి, రాజశేఖర్‌రెడ్డి, మనోజ్, ప్రభాకర్, స్వర్ణలత, కృష్ణవేణి, నాగేశ్వరరావు, రవికుమార్, అశోక్, వెంకటేష్‌చౌదరి, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, సురేంద్ర, లోకేష్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతో విద్యాబోధన భేష్

- క్రీడలు, సాంస్కృతిక కళలపై అభ్యాసం
- గురురాజాలో అట్టహాసంగా వార్షికోత్సవ వేడుకలు


విద్యార్థినిని సన్మానిస్తున్న అతిథులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలో ఉన్న శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మైదానంలో 22వ వసంతోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా విశిష్ట అతిరథ మహారధుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లుగా పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈవసంతోత్సవమునకు ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, చైర్‌పర్సన్ మాబున్నీసా, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ, డైరెక్టర్ మౌలాలిరెడ్డి అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి 22వ వసంతోత్సవం వార్షిక సంచికను ఆవిష్కరించారు. 2022-23 సంవత్సరంలో పదిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి పారితోషికంతో పాటు ప్రతిభా పురస్కారాలను అంద జేశారు. 2012-13 విద్యాసంవత్సరంలో విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. డాక్టర్ దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 2002 సంవత్సరంలో 120మంది విద్యార్థులతో ప్రారంభమైన మా ప్రస్థానం నేడు తల్లిదండ్రుల పూర్వ విద్యార్థుల సహకారంతో నేడు వేలాది మంది విద్యార్థులకు విద్యావనంగా విరాజిల్లుతోందన్నారు. ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ గురురాజా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు సాంస్కృతిక కళలు అన్ని అంశాలు మమేకం చేస్తూ సమాజం గర్వించదగ్గ గొప్ప పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని రాష్ట్రస్థాయి మార్కులైన 592-591వంటి మార్కులతో పాటు 550పైగా 134మంది విద్యార్థులు సాధించడం వారి విద్యావిజయాలకు నిదర్శనమన్నా. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ద్వారా నంద్యాల కీర్తిని దేశమంతటా విస్తరింప చేస్తుంటే వారి కుమారులు గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ద్వారా నంద్యాల కీర్తిని రాష్ట్రమంతటా వ్యాపింప చేస్తున్నారన్నారు. ఈవసంతోత్సవం వేడుకలలో కిండర్ గార్టెన్ చిన్నారుల ఫ్యాషన్ షో, జానపద శాస్త్రీయ నృత ప్రదర్శనలు, మోనో యాక్షన్, అతిథులను ఆకట్టుకుంటున్నాయి. విద్యార్థులు కేరింతలతో వసంతోత్సవ వేడుకలలో ఆనందంగా వీక్షించారు. విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి అతిథులకు పూలమాలతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు.


తన నాట్య అభినయంతో ఆకట్టుకున్న చిన్నారి నృత్యం


అద్భుత విన్యాసాలతో చిన్నారుల నృత్య ప్రదర్శనలు


విద్యార్థికి బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచాలు



విద్యాసంస్థల వార్షిక బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం